# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 361 పేజీలు - 6 బుధవారం 20 నవంబర్ 2024


## 83,64,331 ఇండ్లలో ఇంటింటి సర్వే పూర్తి

- సీఎస్ శాంతికుమారి

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 19 :** రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కులగణనలో మంగళవారం వరకు 83,64,331 ఇండ్లలో సర్వే పూర్తి అయినట్టు సీఎస్ శాంతికుమారి తెలిపారు. 6న ప్రారంభమైన ఈ సర్వే 72% పూర్తయినట్లు చెప్పారు. ములుగు జిల్లా 98.9% పూర్తి చేసి రాష్ట్రంలో ప్రథమ స్థానం లో నిలిచిందన్నారు. 95 శాతంతో నల్లగొండ జిల్లా ద్వితీయ స్థానంలో, 93.3 శాతంతో జనగామ జిల్లా తృతీ య స్థానంలో నిలిచిందని వెల్లడించా రు. 50.3 శాతంతో జీహెచ్ఎంసీ చివరిస్థానంలో నిలిచిందన్నారు. సర్వేలో 87,807 మంది సిబ్బంది, 8,788 మంది పర్యవేక్షకులు పాల్గొంటున్నారని చెప్పారు. 52,493 గ్రామీణ, 40,901 అర్బన్ బ్లాకులుగా విభజించి సమగ్ర ఇంటింటి సర్వే చేపడుతున్నామని తెలిపారు.



## అభివృద్ధిని అడ్డుకునే కుట్రలను సహించం

- కిరాయ మూకలతో చెరేగితే చండాడుతాం
- దుర్బుద్ధి పనులను మారుకోకుంటే జైలుకు తరలిస్తాం
- కెసిఆర్ ఫామ్‌హౌజ్ వీడి ప్రజల్లోకి రావాలి
- తెలంగాణను అప్పలతో ముంచారు
- తాగుబోతుల రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనుడు
- మహిళల అండతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు
- వారి అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం
- వరంగల్‌ను ప్రముఖ నగరంగా తీర్చిదిద్దుతాం
- ఇక్కడ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కట్టుబడి ఉన్నాం
- వరంగల్ వేదికగా విజయోత్సవ సభలో సిఎం రేవంత్

**తొలి అక్షరం/వరంగల్, నవంబర్ 19 :** తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేలా బీఆర్ఎస్ నేతలు కుట్రలు చేస్తే జైల్లో పెడతాం అని సిఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కుట్రలు కుతంత్రాలతో అభివృద్ధిని అడ్డుకోలేరని అన్నారు. పదేళ్లపాటు తెలంగాణను దోచుకున్న సొమ్ముతో కిరాయిమనుషులతో అడ్డుకుంటే ఊరుకోబోమని హెచ్చరించారు. వరంగల్ వేదికగా బీఆర్ఎస్ పార్టీపై, ఆ పార్టీ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం చేయలేని పనులు తాము చేస్తుంటే పనులు చేస్తుంటే కుట్రలు, కిరాయి రౌడీలతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. దుర్బుద్ధితో అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేసీఆర్ అనే మొక్కను తెలంగాణ గడ్డపై మళ్ళీ మొలవ నివ్వనని శపథం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ తెచ్చిన బెల్ట్ షాపులు ఊరురా ఉన్నాయని విమర్శించారు. రాష్ట్రంలో తాగుబోతుల సంఘానికి ఏకైక అధ్యక్షుడు కేసీఆర్ అని.. ఆయన ఫుల్ బాటిల్‌కు బ్రాండ్ అంబాసిడరని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్న పదేళ్ల పాటు కేసీఆర్ జనాన్ని మత్తులో ముంచెత్తాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోన్న సందర్భంగా ప్రభుత్వం- ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో ప్రజా పాలన విజయోత్సవ తొలిసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరై సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మాట ఇచ్చి.. పదేళ్లలో రుణమాఫీ చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో

## ఏం చేశారని సంబరాలు చేసుకుంటున్నారు

- అన్నిరంగాల్లో విఫలం అయ్యిందని ప్రజలు అంటున్నారు
- హామీల చర్చపై రేవంత్ సవాలును స్వీకరిస్తున్నా
- నీతో మోడీ ఎందుకు..మేము వస్తాం...ఎక్కడో చెప్పండి
- లగచర్ల ఘటనతో రాష్ట్ర రైతుల్లో తీవ్ర ఆందోళన
- ఏ క్షణాన మా భూములు పోతాయో అని భయం
- మీడియా సమావేశంలో బిజెపి ఎంపి ఈటెల రాజేందర్



**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 19 :** కాంగ్రెస్ సంబరాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని మల్కాజ్‌గిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ ఎద్దేవా చేశారు. ఏం ఘనత సాధించారని సంబరాలు చేసుకుంటున్నారని సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని మెజార్టీ ప్రజలు చెబుతున్నారంటూ విమర్శించారు. భాజపా రాష్ట్ర

వివరాలు 2లో

## పెరుగుతున్న చలి తీవ్రత

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 19 :**

రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్నది. దీంతో పగటి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 9.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ సీజన్‌లో రాష్ట్రంలో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదవడం ఇదే మొదటిసారి. రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, ఆదిలాబాద్, సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో 10 నుంచి 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. ఇక హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో 12.4 డిగ్రీలు, బీహెచ్‌ఈఎల్‌లో 12.8 డిగ్రీలు, ఇబ్రహీంపట్నం, మంగల్‌పల్లిలో 11.4 డిగ్రీలు, దక్షిణ హైదరాబాద్‌లో



13 నుంచి 15 డిగ్రీలు, కోర్ సిటీలో 17 నుంచి 19 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న ఎనిమిది రోజులు వాతావరణం ఇలాగే ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే అవకాశం ఉందని, ప్రజలు తగిన

## కొడంగల్ పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉందా..?

- లగచర్ల.. చైనా సరిహద్దుల్లోని కల్లోలిత ప్రాంతమా..?
- అర్ధరాత్రి గిరిజన ఆడబిడ్డలపై దమనకాండ
- మహిళా సంఘాల నేతలపైనా దౌర్జన్యమా?
- వాళ్ళని కాంగ్రెస్ ఎందుకు అడ్డుకుంటోంది..?
- వాస్తవాలను తొక్కిపెట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది..?
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శలు
- కాంగ్రెస్ అసమర్థ పాలనతో నిత్యం ఆత్మహత్యలు



**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 19 :** సీఎం రేవంత్ రెడ్డి సొంత ఇలాకాలో ఇంతటి నిర్బంధం ఏమిటి..? కొడంగల్ ఏమైనా పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉందా..? లేక లగచర్ల.. చైనా సరిహద్దుల్లో ఉన్న కల్లోలిత ప్రాంతమా..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. లగచర్లకు వెళ్తున్న మహిళా సంఘాల నేతలపై పోలీసులు దౌర్జన్యం ప్రదర్శించిన సంగతి తెలిసిందే. ప్రజా సంఘాలకు చెందిన మహిళా నేతలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ ఘటనపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు.లగచర్లలో అర్ధరాత్రి గిరిజన ఆడబిడ్డలపై దమనకాండే కాదు.. పట్టపగలు వెళ్లిన మహిళా సంఘాల నేతలపైనా దౌర్జన్యమా..? అని కేటీఆర్ మండిపడ్డారు. నిజనిర్ధారణకు వెళ్లిన వారిని కాంగ్రెస్ ఎందుకు అడ్డుకుంటోంది..? వాస్తవాలను తొక్కిపెట్టాలని ఈ సర్కారు ఎందుకు ప్రయత్నిస్తోంది..? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఇంటర్‌నెట్ సేవలు నిలిపివేశారు. కొడంగల్‌కు వెళ్లే అన్ని దారుల్లో పోలీసుల పహారా ఏర్పాటుచేశారని కేటీఆర్ తెలిపారు.మీరెంత దాచే ప్రయత్నం చేసినా నిజం దాగదు.. ఇప్పటికే లగచర్లలో కాంగ్రెస్ సర్కారు కిరాతకం ఢిల్లీకి చేరింది. దేశ రాజధానిలో మీ అరాచకపర్వంపైనే తీవ్ర చర్చ జరుగుతోంది. ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీలను అడ్డుకోవడం అంటేనే.. కాంగ్రెస్ సర్కారు తప్పుచేసినట్టు ఒప్పుకున్నట్టే లెక్క అని కేటీఆర్ పేర్కొన్నారు. మహిళా సంఘాలను అడ్డుకున్నందుకు క్షమాపణలు చెప్పాలి. లగచర్లలో నిర్బంధాన్ని ఎత్తివేసి.. ప్రజాస్వామ్యాన్ని

వివరాలు 2లో

## ఇందిరకు ఘన నివాళి

- నివాళి అర్పించిన రాహుల్, ఖర్గే




## కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాక్

- రెగ్యులరైజ్ జివో 16 కొట్టివేత
- క్రమబద్ధీకరణ రాజ్యాంగ విరుద్ధమని వెల్లడి
- రెగ్యులరైజేషన్‌కు వ్యతిరేకంగా కోర్టుకు ఎక్కిన నిరుద్యోగులు

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 19 :** కాంట్రా క్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాకిచ్చింది. వారి రెగ్యులరైజేషన్ చెల్లదని తీర్పునిచ్చింది. రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ ఉద్యోగులకు తెలంగాణ హైకోర్టు షాకిస్తూ...సెక్షన్ 10ఏ ప్రకారం తీసుకొచ్చిన జీవో 16ను తెలంగాణ హైకోర్టు మంగళవారం నాడు కొట్టివేసింది. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయడం రాజ్యాంగ విరుద్ధం అని హైకోర్టు స్పష్టం చేసింది. జీవో 16 ద్వారా గత బిఆర్ఎస్ ప్రభుత్వం వేలాది మందిని రెగ్యులరైజ్ చేసింది. ముఖ్యంగా విద్య, వైద్య శాఖల్లోనే ఎక్కువ మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించింది. తాజాగా హైకోర్టు సంచలన తీర్పుతో రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ ఉద్యోగుల భవితవ్యం మళ్లీ ఆందోళనలో పడింది. బీఆర్ఎస్ ప్రభుత్వం



రెగ్యులరైజ్ చేసిన ఉద్యోగులను తిరిగి కాంట్రాక్ట్ ఉద్యోగులుగా కొనసాగించాల్సి ఉంటుందని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని పిటిషనర్లు తెలిపారు. అయితే దీనిపై హైకోర్టు నుంచి తమకు ఆర్డర్ కాపీ వస్తే స్పష్టత వస్తుందని అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ సెక్షన్ 10ఏ ప్రకారం జీవో 16ను

వివరాలు 2లో



## ఢిల్లీలో తీవ్ర కాలుష్యంతో ఇబ్బందులు

- అలాంటి పరిస్థితి రావద్దని ఈవీ పాలసీ తెచ్చాం
- కాలుష్యంతో పాఠశాలలు బంద్ చేసే పరిస్థితి
- ఎలక్ట్రిక్ వాహనాలను విస్తృతంగా వాడేలా ఈ పాలసీ
- రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 19 :** తెలంగాణలో అలాంటి పరిస్థితి రావద్దని ఈవీ పాలసీ తెచ్చామని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి మేరకు ఢిల్లీలో తీవ్ర కాలుష్యంతో పాఠశాలలు బంద్ చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. హైదరాబాద్, తెలంగాణలో అలాంటి పరిస్థితి రావద్దని ఈవీ పాలసీ తెచ్చామన్నారు. తెలంగాణ ఎలక్ట్రిక్ వాహనాలను విస్తృతంగా ప్రజలు వాడేలా ఈ పాలసీ ఉందన్నారు. ఈవీ వాహనాలపై రోడ్డు టాక్స్ రిజిస్ట్రేషన్ ఫీజు 100 శాతం మినహాయింపు ఇస్తున్నామన్నారు. ఇప్పటికే

వివరాలు 2లో

## కొడంగల్ పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉందా..?

(మొదటి పేజీ తరువాయి)

పునరుద్ధరించాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అసమర్ధ పాలన కారణంగా ఆర్థికంగా చితికిపోయి రైతులు, ఆటోడ్రైవర్లతోపాటు వివిధ వర్గాలకు చెందిన వారు నిత్యం ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా కవితాత్మంగా, తీవ్రంగా స్పందించారు. రోజుకో చావుతో తెలంగాణ తెల్లారుతోందని, కాంగ్రెసోడి కుట్రలకు బలైపోతున్నదని మండిపడ్డారు. రాజ్యహింసతో రాష్ట్రం నిత్యం తల్లడిల్లుతోందని, గాయాలతో గోడుగోడునా విలపిస్తోందని విమర్శించారు. రైతు రారాజుగా బ్రతికిన తెలంగాణలో అన్నదాతల ఆత్మహత్యలు నిత్యకృత్యమాయెనని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధికి చిరునామాగా మారిన రాష్ట్రంలో జీవనోపాధి కరువై బడుగులు బలిపీఠం ఎక్కవట్టెనని ఆయన వాపోయారు. ఇది ఎవడు చేసిన పాపమని, ముమ్మాటికీ మార్పు తీసుకొచ్చిన శాపమేనని పేర్కొన్నారు. తన పోస్టుకు ఓ రైతు, ఓ ఆటోడ్రైవర్ ఆత్మహత్యలకు సంబంధించిన పేపర్ క్లిప్పింగ్‌లను జతచేశారు.

## ఎస్‌బీఐలో భారీ చోరీ

**తొలి అక్షరం/వరంగల్, నవంబర్ 19 :** వరంగల్ జిల్లా ఎస్‌బీఐ బ్యాంకులో సుమారు రూ.10 కోట్ల విలువ చేసే బంగారాన్ని దుండగులు ఎత్తుకెళ్లారు. వివరాల్లోకి వెళ్తే.. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సోమవారం రాత్రి భారీ చోరీ జరిగినట్లు తెలిసింది. లాకర్‌లో భద్రపరిచిన బంగారాన్ని దుండగులు ఎత్తుకెళ్లినట్లు తెలిసింది. గ్యాస్ కట్టర్‌తో కిటికీని కట్ చేసి బ్యాంక్ లోపలికి ప్రవేశించిన దొంగలు దాదాపు రూ.10 కోట్ల విలువచేసే బంగారాన్ని అపహరించినట్లు తెలిసింది. అధికారుల ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ రంగంలోకి దింపి విచారణలో వేగం పెంచారు.

## మహిళలను వ్యాపారులుగా తీర్చిదిద్దుతాం

### - వరంగల్ సభలో మంత్రి సీతక్క హామీ

**తొలి అక్షరం/వరంగల్, నవంబర్ 19 :**రాష్ట్రంలో 60 లక్షల మంది మహిళలను వ్యాపారులుగా మార్చాలనేదే తమ ప్రభుత్వం లక్ష్యమని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోన్న సందర్భంగా ప్రభుత్వం -ప్రజా పాలన -ప్రజా విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ తొలి సభ నిర్వహించారు. ఈ సభకు హాజరైన మంత్రి సీతక్క మాట్లాడుతూ.. రాష్ట్రంలోని మహిళలపై భారం పడకూడని తమ ప్రభుత్వం భావిస్తోందని.. ఇందులో భాగంగానే గ్యాస్ సిలిండర్‌పై రాయితీ ఇచ్చి భారం తగ్గించామని పేర్కొన్నారు. దీంతో పాటుగా నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చి ఆర్థిక భారం తగ్గించామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం మహిళలకు ఎంతోగానో ఉపయోగపడుతోందని తెలిపారు. ఆర్టీసీ అ÷-దదె బస్సుల్లోనూ మహిళలకు ఫ్రీ బస్సు జర్నీ స్కీమ్ కొనసాగిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణంపైన విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రాష్ట్రపతి దృష్టికి లగచర్ల ఘటన

### -అపాయింట్‌మెంట్ కోసం బీఆర్ఎస్ నాయకుల ప్రయత్నాలు

**తొలి అక్షరం/కొడంగల్, నవంబర్ 19:** లగచర్ల ఘటనను రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ భావిస్తోంది. లగచర్ల ఫార్మా బాధితులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దగ్గరికి తీసుకెళ్లాలని యోచిస్తోంది. ఈ మేరకు ఢిల్లీలోని ఆ పార్టీ నేతలు రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరారు. ఇప్పటికే లగచర్లలో గిరిజన కుటుంబాలపై జరిగిన దాడులు, అక్రమ అరెస్టులపై ఎస్సీ, ఎస్టీ, మహిళ, మానవహక్కుల కమిషన్‌లను కలిసి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో లగచర్లలో గిరిజనులపై జరిగిన అణిచివేత తాలూకు సమాచారాన్ని రాష్ట్రపతి కార్యాలయ అధికారులు కోరారు. దాంతో బలవంతపు భూ సేకరణ, పోలీసులు చేసిన దుర్మార్గపు దాడులు, లైంగిక దాడి వంటి అంశాలతో కూడిన పత్రాలను బీఆర్ఎస్ నేతలు రాష్ట్రపతి కార్యాలయానికి అందజేసినట్లు సమాచారం. రాష్ట్రపతిని స్వయంగా కలసి తమ గోడు వినిపించాలని, అప్పటిదాకా హస్తినలోనే ఉండాలని గిరిజన మహిళలు నిర్ణయించుకున్న నేపథ్యంలో బాధితులను రాష్ట్రపతి దగ్గరకు తీసుకెళ్లాలని బీఆర్ఎస్ భావిస్తోంది.

### ఫోన్ ట్యాపింగ్ కేసు.. హైకోర్టును ఆశ్రయించిన శ్రావణ్ కుమార్

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్19:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు మళ్లీ తెరపైకి వచ్చింది. గత కొంతకాలంగా ఈ కేసులో విచారణ కొనసాగుతూనే ఉంది. తాజాగా పలువురు బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకు పోలీసులు నోటీసులు ఇవ్వడంతో మరోసారి హాట్ టాపిక్ గా మారింది. ఈ కేసులో ఓ మీడియా ఛానెల్ ఎండీగా ఉన్న శ్రావణ్ కుమార్‌ను పోలీసులు నిందితుడిగా చేర్చిన సంగతి తెలిసిందే.ఇప్పటికే శ్రావణ్‌కు నాంపల్లి కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. తాజాగా శ్రావణ్ కుమార్ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించాడు. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని హైకోర్టులో పిటిషన్ వేశారు. దీంతో విచారించిన న్యాయస్థానం తదుపరి విచారణను ఈ నెల 28కి వాయిదా వేసింది.

## అభివృద్ధిని అడ్డుకునే కుట్రలను సహించం

(మొదటి పేజీ తరువాయి)

మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఆరు నెలల్లోనే రుణమాఫీకి రూ.18వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ఒక్కసారి ఓడిస్తే.. మళ్లీ ప్రజల మొహం చూడరా? అధికారం ఇస్తే దోచుకోవడం.. ఓడిస్తే ఫామ్‌హౌస్‌లో కూర్చోవడమేనా మీ పని అని ప్రశ్నించారు. ప్రజల మీద ప్రేమ ఉంటే ఎందుకు ప్రజల మధ్యకు రావడం లేదని నిలదీశారు. నిజంగా ప్రజలు కష్టాల్లో ఉంటే వాళ్ల మధ్యకు వచ్చి ఎందుకు అడగటం లేదన్నారు. రాహుల్ గాంధీని చూసి కేసీఆర్ బుద్ధి తెచ్చుకోవాలన్నారు. మూడుసార్లు అధికారం దక్కకపోయినా.. రాహుల్ గాంధీ ప్రజల మధ్యే ఉన్నారని గుర్తు చేశారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ తన బాధ్యతను ఎందుకు నిర్వర్తించడం లేదని నిలదీశారు.రాష్ట్ర ఆదాయం నెలకు రూ.18500 కోట్లలో రూ.6500 కోట్లు జీతాలు రూపంలో.. మరో రూ.6000 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీ రూపంలో పోతున్నాయని తెలిపారు. దీనిపై అసెంబ్లీలో చర్చ పెడదాం రావాలని కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌కు సవాల్ విసిరారు. నువ్వు అసెంబ్లీకి రావు.. ఇద్దరు చిల్లరగాళ్ళను వదిలావని కేటీఆర్, హరీష్ రావుపై ఘాటు విమర్శలు చేశారు. అభివృద్ధిని అడ్డుకోవాలని ఎవరైనా కుట్రలు కుతంత్రాలు చేస్తే జైల్లో పెట్టి ఊచలు లెక్క పెట్టిస్తామని హెచ్చరించారు. 11 నెలల్లోనే ప్రజలు ఏం కోల్పోయారో వాళ్లకు తెలిసొంచ్చిదన్న కేసీఆర్ వ్యాఖ్యలకు సైతం కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ మీరు ఫామ్ హౌజ్‌లోనే ఉండండి.. ప్రజలు ఏం కోల్పోలే.. మీ ఇంట్లో నలుగురి పదవులు మాత్రం పోయాయని రివర్స్ కౌంటర్ ఇచ్చారు. దీంతో 50వేలమందికి ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. బీఆర్ఎస్ అధికారం దిగిపోతే కేసీఆర్, కుటుంబ సభ్యుల ఉద్యోగాల ఊడాయి తప్ప.. రాష్ట్రానికి ఏం కాలేదు. కేసీఆర్.. హాయిగా మీరు ఫామ్ హౌస్‌లో పడుకోండి. అవసరమైతే అక్కడే వైన్ షాప్ ఏర్పాటు చేయిస్తా. మీ ఉద్యోగాలు పోయాయి కాబట్టి రైతులకు రుణమాఫీ జరుగుతోంది. ఇంకా కొంతమందికి సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ జరగలేదు. కచ్చితంగా చేసి తీరుతాం. అభివృద్ధిపై చర్చకు బిర్లా-రంగాలు సిద్ధమా..? రైతు రుణమాఫీ చేస్తే అభినందించాల్సిందిపోయి విమర్శిస్తున్నారు. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అనలేదా?. ఆయన ఏం చెప్పాలనుకుంటున్నారో అసెంబ్లీకి వచ్చి చెప్పాలి. నువ్వు ఎప్పుడంటే అప్పుడు అసెంబ్లీ పెట్టిస్తా. కేసీఆర్ ప్రజల్లోకి వచ్చి మాట్లాడాలి. ఆయన రాకుండా ఇద్దరు చిల్లరగాళ్లను పంపుతున్నారని మండిపడ్డారు. వరంగల్‌ను అభివృద్ధి చేస్తే సగం తెలంగాణను వృద్ధిలోకి తీసుకొచ్చినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తర తెలంగాణకే తలమానికంగా వరంగల్ ను అభివృద్ధి చేస్తామన్నారు. వరంగల్ జిల్లా మంత్రి, ఇన్‌ఛార్జ్ మంత్రి పట్టుబట్టి అభివృద్ధి పనులను సాధించుకున్నారని చెప్పారు. విమానాశ్రయంతో వరంగల్ రూపురేఖలు మారనున్నాయన్నారు. చాలా రాష్ట్రాల్లో నాలుగైదు విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణలో మాత్రం ఇప్పటివరకు ఒకేఒక ఎయిర్‌పోర్టు ఉందన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలంతా కోరుకున్నారని.. తమను దీవించి పదవులిచ్చిన ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చేందుకు ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. అందుకే ఆడబిడ్డల రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత మా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీపై ఉంది. 2014 నుంచి 2019 వరకూ బీఆర్ఎస్ మంత్రివర్గంలో ఒక్క మహిళా మంత్రిగా లేరని ఆయన చెప్పారు. ప్రస్తుతం తెలంగాణ మహిళలు ఇచ్చిన తీర్పుతో మొదటి మంత్రివర్గంలోనే కొండా సురేఖ, సీతక్కకు మంత్రులుగా అవకాశం కల్పించామని సీఎం చెప్పుకొచ్చారు. ఈ ఓరుగల్లు ఆడబిడ్డలకే మంత్రివర్గంలో ప్రముఖస్థానం ఇచ్చి నేటి సభా నిర్వహణ కార్యక్రమాన్ని సైతం వారి చేతుల్లోనే పెట్టామని రేవంత్ తెలిపారు. ఇదే కాకుండా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కడియం కావ్యను పార్లమెంట్‌కు పంపించామని ఆయన చెప్పారు. ఆమె తెలంగాణ సమస్యలపై పార్లమెంట్‌లో గళం విప్పుతోందని అన్నారు. పాలకుర్తిలో ఓ రాక్షసుడు రాజ్యమేలుతుంటే యశస్విని రెడ్డి అనే సోదరి ఆ రాక్షసుడిని ఎన్నికల్లో ఓడించి పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ చీఫ్ సెక్రటరీ కూడా ఆడబిడ్డనే అని ఆయన తెలిపారు. అనేక మంది మహిళా అధికారులు పలు జిల్లాలకు కలెక్టర్లుగా ఉన్నారని వెల్లడించారు. వరంగల్ కార్పొరేషన్ మేయర్‌గా కూడా ఓ మహిళలే ఉందని సీఎం చెప్పుకొచ్చారు. వారి రుణం ఇంకా తీర్చుకోవాల్సిన అవసరం ఉందని ప్రజాపాలన విజయోత్సవ సభలో రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణను అవమానించిన, వ్యతిరేకించిన ప్రధాని మోదీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఊడిగం చేస్తున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. గెలిపించిన సికింద్రాబాద్ ప్రజలను కిషన్ రెడ్డి ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. గుజరాత్‌లో సబర్మతి సుందరీకరణను సమర్థించి.. మూసీ సుందరీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ధ్వజమెత్తారు. మంత్రులు భట్టి విక్రమార్క,కోమటిరెడ్డి,శ్రీధర్ బాబు, పొంగులేటి,జూపల్లి, పొన్నంప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, ఎంపి కడియం కావ్య, కడియం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



## ఏం చేశారని సంబరాలు చేసుకుంటున్నారు

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అబద్దాల పునాదుల మీద రేవంత్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని, ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. హామీల చర్చపై రేవంత్ సవాలును స్వీకరిస్తున్నా. నీ హామీల అమలుపై చర్చకు మోడీ ఎందుకు? ఇక్కడ మేము ఉన్నాం. ఎక్కడ చర్చకు రావాలో రేవంత్ చెప్పాలి. మేము సిద్దంగా ఉన్నాం. నీ ఆరు గ్యారంటీలే కాదు 420 హామీలపై చర్చిద్దామని ఈటల రాజేందర్ అన్నారు. గత ప్రభుత్వం ముచ్చర్లలో ఫార్మాసిటీకోసం 19వేల ఎకరాలు భూ సేకరణ చేసేందుకు ప్రయత్నించింది. ఫార్మాసిటీలను రద్దు చేస్తాని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపర్చింది. ఫోర్త్ సిటీకోసం 30వేల ఎకరాలు అంటున్నారు. ఫోర్త్ సిటీ కోసం రైతుల పొట్ట కొడుతున్నారు. ఫార్మా సిటీ రద్దు అన్నారు.. కొడంగల్‌లో ఎందుకు రాద్దాంతం చేస్తున్నారు. లగచర్లలో మా మీద దాడి జరగలేదని కలెక్టరే చెబుతున్నారు. అయినా, రైతులను నానా హింసలకు గురి చేస్తున్నారు. ఎనిమిది నెలలుగా నిరసన తెలుపుతున్న వారిని గుర్తించి పోలీసులు వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. లగచర్ల రైతులు నక్సలైట్లా వాళ్లేమైనా సంఘ విద్రోహ శక్తులా అంటూ ప్రశ్నలు కురిపించారు. నర్మదా, సబర్మతి నదుల్లాగే మూసీ అభివృద్ధి జరగాలి.. అందుకు స్పష్టమైన ప్రణాళిక ఉండాలి. మూసీ ఇరువైపులా ఇళ్లను కూల్చి భూములను రియల్ ఎస్టేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన సంబరాలపై ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. ముచ్చర్లలో గత ప్రభుత్వం 14 వేల ఎకరాలు భూసేకరణ చేశారు. ఆ భూములు పోగొట్టుకున్న రైతులు కూలీలుగా మారారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో ఫార్మా సిటీ రద్దు చేసి.. రైతులకు తిరిగి భూమి ఇస్తామని చెప్పారు. ఫోర్త్ సిటీ పేరుతో 14 వేల ఎకరాలకు తోడుగా మరో 16 వేలు సేకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. రియల్ ఎస్టేట్ పేరుతో రైతుల భూములు లాక్కోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కొడంగల్ లో రైతులు భూమి ఇవ్వలేమని కాళ్ళు మొక్కినా బెదిరించి సెకరించే ప్రయత్నం చేస్తున్నారు. స్వయంగా కలెక్టర్ నాపై దాడి జరగలేదని చెప్పారు. లగచర్ల చుట్టూ పక్కల గ్రామాలకు మాత్రమే సమస్య కాదు.. ప్రతీ రైతు రేపటి రోజున మాకు సమస్య వస్తుందని భయపడుతున్నారు. రైతులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. రైతులు నక్సలైట్లు కాదు.. వేరే వాళ్ళ భూములు అడగడం లేదు.. రేవంత్ రెడ్డిది మా కొడంగల్ కాకపోయినా గెలిపిస్తే మమల్ని హింసిస్తున్నారని రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఎంతో మంది ముఖ్యమంత్రులను చూశాం.. కానీ రేవంత్ లా ప్రజలను ఇంతగా ఎవరు హింసించ లేదు. మూసీ పక్కన ఉన్న భూములను లాక్కొని.. కార్పొరేట్ కంపెనీలకు ఇచ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తున్నారు. ఒక వైపు హైడ్రా కూల్చివేతలు.. మరోవైపు లగచర్ల లాంటి ఘటనలు జరుగుతుండగా ఇంకోవైపు ప్రభుత్వం సంబరాలు చేసుకుంటున్నారని ఈటెల విమర్శలు చేశారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఇచ్చిన హామీలు నెరుపుతున్నాయా అనేది ముఖ్యమంత్రే చెప్పాలి. ప్రధాని మోదీని విమర్శించే స్థాయి సీఎంకు ఉందా రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి. మీ మేనిఫెస్టో ఏమయ్యింది. మహిళలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి. ఆర్టీసీ కార్మికులకు పీఆర్‌సీ ఇస్తామన్నారు.. ఇచ్చారా... రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక అత్యధికంగా ఆత్మహత్య లు చేసుకుంటున్నది ఆటో డ్రైవర్లు. బెల్టు షాపులు రద్దు చేస్తామన్నారు ఏమైందన్నారు. రాష్ట్రంలో లిక్కర్ ఏరులై పారుతోంది. రాష్ట్ర ప్రజలకు ఏమిచ్చారని సంబరాలు చేసుకుంటున్నారని ఈటల రాజేందర్ ప్రశ్నించారు. రేవంత్ ! నీ స్థాయి ఎంత మహారాష్ట్ర వెళ్లి ప్రధానిపై ఇష్టారాజ్యంగా మాట్లాడు తున్నావు. ప్రజాక్షేత్రంలో ఒకలా . ! ఢిల్లీ వెళ్లి మోడీని కలిసినప్పుడు మరోలా వ్యవహరిస్తున్నావు. ఏ వర్గాన్ని వదలకుండా అన్ని వర్గాల ప్రజలను రేవంత్ మోసం చేశాడని మండిపడ్డారు. నెలనెలా నాలుగు వేల రూపాయలు ఇస్తానని చెప్పిన నిరుద్యోగ భృతి ఏమైంది ? ఆర్టీసీ కార్మికులకు ఇస్తామని చెప్పిన రెండు పెండింగ్ పీఆర్సీలు ఎందుకు ఇవ్వడం లేదు. కడుపు నొప్పి లేస్తే టాబ్లెట్ దొరకదు.. కానీ కిరాణా కొట్టులో మాత్రం లిక్కర్ దొరుకుతుంది. హామీలు నెరవేర్చకుండా.. ఏ ముఖం పెట్టుకొని ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్ మంత్రులే అంటున్నారు. రేవంత్ రెడ్డి భూమి మీదకు వచ్చి మాట్లాడాలి. చట్టాన్ని మరిచిపోయి బాసుల మాట వింటున్న అధికారులు భవిష్యత్తు పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. భూములు లాక్కోవడానికి నీ అయ్య జాగీరు కాదని హెచ్చరించారు.. రేవంత్ అధికారంలోకి వచ్చాక ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా పోయింది. గతంలో సర్పంచ్ లు, ఎంపీటీసీలుగా పనిచేసిన వారు బిల్లుల కోసం పోతే పది శాతం కమిషన్ తీసుకుంటున్నారని దుయ్యబట్టారు.

## ఇందిరకు ఘనంగా నివాళి... నివాళి అర్పించిన రాహుల్, ఖర్గే



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,నవంబర్19:**మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నివాళులర్పించారు. ఢిల్లీలోని శక్తి స్థల్‌లో ఉన్న ఇందిరా గాంధీ సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం జరిగిన సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు. సందర్భంగా రాహుల్ తన నానమ్మతో ఉన్న అపురూప ఫొటోలను ఎక్స్ వేదికగా షేర్ చేశారు. తన గ్రాండ్‌మా ధైర్యం, ప్రేమ రెండింటికీ ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. ఆమె నుంచి ఎన్నో నేర్చుకున్నట్లు తెలిపారు. ఆమెతో ఉన్న జ్ఞాపకాలే తన బలం అని.. ఎల్లప్పుడూ అవే తనకు మార్గం చూపుతాయంటూ రాహుల్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.కాంగ్రెస్ నేత, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ.. నివాళులర్పించారు. దేశ్యాప్తంగా దివంగత ప్రధాని ఇందిరకునివాళి అర్పించారు. భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, కమలా నెహ్రూ దంపతులకు 1917, నవంబర్ 19న ఇందిరాగాంధీ జన్మించారు. 1960లో కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షురాలిగా ఎంపికయ్యారు. 1964 నుంచి 1966 వరకు సమాచార, ప్రసారశాఖ మంత్రిగా పని చేశారు. తండ్రి మరణం తర్వాత 1966 జనవరి నుంచి 1977 మార్చి వరకు భారత ప్రధానిగా కొనసాగారు. ఇందిరాగాంధీ దేశానికి మొదటి మహిళా ప్రధాని కావడం విశేషం. 1984 అక్టోబర్ 31న ఇందిరాగాంధీని ఆమె బాడీ గార్డులే కాల్చి చంపారు.

## ఢిల్లీలో తీవ్ర కాలుష్యంతో ఇబ్బందులు

(మొదటి పేజీ తరువాయి)

స్క్రాప్ పాలసీ తీసుకొచ్చామన్నారు. కాలుష్యాన్ని తగ్గించాలంటే ప్రజలు 15 సంవత్సరాలు దాటిన వాహనాలు స్వచ్ఛందంగా స్క్రాప్ చేపించాలని అన్నారు. హైబ్రిడ్ వాహనాలపై కూడా పన్ను రాయితీపై ఆలోచిస్తున్నామన్నారు. ప్రజలు ఈవీ వాహనాలు కొనండి అన్నారు. రవాణా శాఖ ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు ఆదేశాలు కాలుష్యాన్ని వెదజల్లే వాహనాలపై కఠినంగా వ్యవహరించాలన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాక్

(మొదటి పేజీ తరువాయి)



కెసిఆర్ ప్రభుత్వం తీసుకుని వచ్చింది. డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలల్లో లెక్చరర్లను గతంలో ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించారని.. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరుద్యోగులు హైకోర్టులో సవాల్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పునకు ఇది విరుద్ధమని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టుకు వివరించారు. విచారణ చేపట్టిన హైకోర్టు జీవోను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. రాష్ట్రంలోని మొత్తం 40 విభాగాల్లో ఉన్న 5,544 కాంట్రాక్టు ఉద్యోగులను గత ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో 2,909 మంది జూనియర్ లెక్చరర్లు, 184 మంది జూనియర్ లెక్చరర్లు(ఒకేషనల్), 390 మంది పాలిటెక్నిక్, 270 మంది డిగ్రీ లెక్చరర్లు, సాంకేతిక విద్యాశాఖలో 131 మంది అటెండర్లు, వైద్య ఆరోగ్యశాఖలోని 837 మంది వైద్య సహాయకులు, 179 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 158 మంది ఫార్మాసిస్టులు, 230 మంది సహాయ శిక్షణ అధికారులు ఉన్నారు. ఎన్నో ఏళ్లుగా సగం జీతానికే సేవలు అందిస్తున్నట్లుగుర్తించిన గత ప్రభుత్వం వారి సేవలను గుర్తించి జివో 16 ద్వారా రెగ్యులరైజ్ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవల్ని గుర్తించి, వారి ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడానికి సెక్షన్ 10ఏ ప్రకారం జీవో 16 తీసుకొచ్చింది. దీని ప్రకారం కాంట్రాక్ట్ ఉద్యోగులను కేసీఆర్ ప్రభుత్వం పర్మినెంట్ చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపింది. అయితే నియామక పరీక్షలు నిర్వహించి ఖాళీలను భర్తీ చేయాలి కానీ, నేరుగా వారిని రెగ్యూలరైజ్ చేయడం రాజ్యాంగ విరుద్ధం అంటూ దాఖలైన పిటిషన్లను ధర్మాసనం మంగళవారం విచారించింది. కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని పర్మినెంట్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను హైకోర్టు కొట్టివేసింది. దాంతో రెగ్యూలరైజ్ అయిన ఉద్యోగులు మళ్లీ కాంట్రాక్ట్ ఉద్యోగులుగా మారను న్నారు. ఏళ్ల తరబడి పడుతున్న వారి కష్టాలు మళ్లీ మొదటికొచ్చాయని చెబుతున్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజ్ ద్వారా నిరుద్యోగులుగా ఉన్న తమకు ఉద్యోగాలు దక్కకుండా పోయాయని నిరుద్యోగులు ఆరోపిస్తూ పిటిషన్ వేశారు. దీంతో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో అని కాంట్రాక్ట్ ఉద్యోగులు ఎదురు చూస్తున్నారు.

## ముఖ్యమంత్రినీ కలిసిన పాలకుర్తి యశస్విని ఝాన్సీ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 19:** హన్మకొండలో మంగళవారం ఇందిరా మహిళా శక్తి సభకి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డినీ హెలిప్యాడ్ వద్ద సహచర ఎంమ్మెల్యే లతో మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికిన పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..పాలకుర్తి ఎమ్మెల్యే లేడీ సింగం శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి అశేష జనవాహిని మధ్య అభినందించారు.

## మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**తొలి అక్షరం/నరసింహుల పేట నవంబర్ 19:** మండల కేంద్రంలో ఘనంగా ఇంద్ర గాంధీ జయంతి వేడుకలు నిర్వహించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జీనుకల రమేష్ అన్నారు మంగళవారం ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వీర వనిత మాజీ ప్రధానమంత్రి ఇంద్రగాంధీ అని కొనియాడారు. ఇందిరా గాంధీ 108వ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు.దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ అన్నారు. ఆమె దేశం కోసం ప్రజల సౌకర్యార్థం 1969 లో బ్యాంకులను జాతీయకరణ చేసి జాతికి అంకితం చేశారన్నారు. అదేవిధంగా జాతీయ ఆహార భద్రత ను తీసుకువచ్చిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ. ఎండి మహబుబూ ఖాన్. రేఖ అనిల్.యాదవ్ యాకయ్య. ఏరా నాగి వెంకన్న. చిర్ర సతీష్. శ్రీనివాస్ రెడ్డి. తో పాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## హామీలను నెరవేర్చడంతో ప్రజాపాలన విజయోత్సవ దినోత్సవం

**- కాంగ్రెస్ పార్టీ పాలనలో అభివృద్ధి**

**- గ్రామశాఖ అధ్యక్షుడు కడుదుల రామకృష్ణ**



**తొలి అక్షరం/నర్సింహులపేట,నవంబర్19:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుంది కనుకనే ప్రజాపాలన విజయోత్సవ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నట్లు గ్రామ శాఖ అధ్యక్షుడు కడుదుల రామకృష్ణ తెలిపారు.మంగళవారం వరంగల్ లో ప్రభుత్వం నిర్వహిస్తున్న విజయోత్సవ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్ళినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే మొదటి సంవత్సరంలోనే హామీలను నెరవేస్తున్నట్లు ఆయన తెలిపారు. మిగిలిన హామీలను దఫ దాఫాలుగా ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. కాంగ్రెస్ శ్రేణులు తదితరులు ఉన్నారు.



## పేదరిక నిర్మూలనకు కృషి చేసిన మాజీ ప్రధాని ఇందిరా గాంధీ

● నేడు హన్మకొండలో జరిగిన ప్రజా పాలన విజయోత్సవ సభకు మండలం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మహిళలు ● కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 19:** గరీబీ హటావో నినాదంతో దివంగత ప్రధాని ఇందిరాగాంధీ పేదరిక నిర్మూలన కృషి చేశారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లు అన్నారు.మంగళవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించారు.మాజీ ప్రధాని చిత్రపటానికి పూలమాలవేసి కాంగ్రెస్ నాయకులు ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఇందిరాగాంధీ ప్రధానిగా ప్రవేశపెట్టిన బ్యాంకుల జాతీయం,ఎస్సీ,ఎస్టీలకు భూమి పంపిణీ వంటి అనేక పథకాలు ప్రజలకు ఎప్పటికీ గుర్తుండిపోతాయని తెలిపారు. గిరిజనులు,దళితుల అభ్యున్నతికి ఆమె ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకొని అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ప్రపంచంలోనే ఇందిరాగాంధీ ఉక్కు మహిళగా పేరుగాంచారని గుర్తు చేశారు.తన హయాంలో రాజభరణాలు రద్దుచేశారని, బ్యాంకులను జాతీయం చేశారని గుర్తు చేశారు.ఇందిరా గాంధీ కుటుంబం వల్లనే దేశం ప్రగతిపథంలో అగ్రరాజ్యాల సరసన నిలిచిందని చెప్పారు. అనంతరం హన్మకొండలో జరిగిన ప్రజా పాలన విజయోత్సవ సభకు మండలం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లడంతో జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి,మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు మెరుగు మల్లేశం గౌడ్, కిషన్ యాదవ్, ముద్దసాని సురేష్, వెంకన్న యాదవ్,వెలుగు మహేశ్వరి,బిజ్జాల అనిల్, యశోద తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్ ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులను సన్మానించడం అభినందనీయం

● టీచర్స్ క్లబ్ అధ్యక్షుడు చింతల సురేష్




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 19:** వరల్డ్ టాయిలెట్స్ డే సందర్భంగా పారిశుద్ధ కార్మికులను సన్మానించడం అభినందనీయం అని టీచర్స్ క్లబ్ అధ్యక్షుడు చింతల సురేష్ అన్నారు. మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్ ఆధ్వర్యంలో వరల్డ్ టాయిలెట్స్ డే సందర్భంగా ప్రతిరోజు నిత్యం గ్రామాలు పట్టణాలు నగరాలను శుభ్రంగా ఉంచే పారిశుధ్య కార్మికులను సన్మానించడం జరిగింది. క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ మాట్లాడుతూ..వరల్డ్ టాయిలెట్స్ డే ను పురస్కరించుకుని మన తొర్రూరులోని మున్సిపాలిటీలో పనిచేస్తూ ప్రతిరోజు ఉదయం 5:30 గంటల నుండి పని ప్రారంభించి ఏలాంటి చెత్త చెదారం లేకుండా శుభ్రం చేసే పారిశుద్ధ కార్మికులను టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించడం అభినందనీయమన్నారు. ఎంతో కష్టపడి పనిచేసే పారిశుధ్య కార్మికులను గుర్తించడం టీచర్స్ క్లబ్ కి సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి వెలిదే సురేష్ కుమార్, మరియు క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ రాయిపెల్లి యాకయ్య, క్లబ్ ప్రతినిధులు తోట రమేష్, క్లబ్ డైరెక్టర్ చింతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**తొలిఅక్షరం/నెక్కొండ,నవంబర్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో భారతరత్న, భారత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ, స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి గారు మాట్లాడుతూ భారత దేశానికి తొలి మహిళా ప్రధాని గా పనిచేసి, ఉక్కు మహిళ గా పేరు తెచ్చుకొని ప్రపంచంలోనే అత్యుత్తమ పరిపాలన అందించి, గొప్ప రాజనీతిజ్ఞురాలుగా ఇందిరా గాంధీ నిలిచారని అన్నారు. భారత దేశంలో రాజభరణాలను రద్దుచేసి, బ్యాంకులను పేద ప్రజల కోసం జాతీయం చేసినటువంటి గొప్ప వ్యక్తి అని, "గరీబీ హఠావో నినాదంతో దేశ ప్రజల పేదరికంను పారదోలిన సాధ్వికురాలు శ్రీమతి ఇందిరాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, కొల్లి సుబ్బారెడ్డి, ఈదునూరి సాయి కృష్ణ, లావుడియా తిరుమల నాయక్, చల్లా పాపిరెడ్డి, రావుల మహిపాల్ రెడ్డి, కొత్తకొండ గణేష్, మౌటం కృష్ణంరాజు, తాళ్ల పెల్లి భాస్కర్, పొట్ల పెల్లి వీరస్వామి, ఎండి అఫ్జల్, వనం ఏకాంతం, బానోత్ శ్రీకాంత్ నాయక్, గట్ల వరుణ్, రమేష్, కందిగ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రతీ మంగళవారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం

● జమున రమేష్, సింగారపు మధు, జక్కుల స్రవంతి లింగమూర్తిల సహకారంతో...




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 19:** మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రతీ మంగళవారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం మంగళవారం తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని జయశంకర్ సర్కిల్ లో మాశెట్టి జమున రమేష్, సింగారపు మధు, జక్కుల స్రవంతి లింగమూర్తిల సహకారంతో కొనసాగింది. ఈ కార్యక్రమంలో సంస్థ మండల అధ్యక్షుడు కాసోజు సాయినాథ్ చార్యులు, పయ్యావుల ప్రవీణ్ యాదవ్, కొత్త వెంకట్ రెడ్డి, మియాపురం రమాకాంత్, చీకటి శ్రీధర్, యనమాల శ్రీధర్, కాసోజు రాజేష్, మద్దెల సంతోష్, శ్రీపాద పీతాంబ్రచారి, కందుకూరి బాస్కర్, దరావత్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని ఇందిరా గాంధీజీకి పూలమాలతో నివాళులర్పించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 19:** మహబూబాబాద్ జిల్లాలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరా గాంధీ భారత తొలి మహిళా ప్రధాని 107 జయంతి సందర్భంగా నెహ్రూ సెంటర్లో మంగళవారం జాతీయ అధ్యక్షుడు మంగళపెల్లి హుస్సేన్, కమిటీ సభ్యులు కలిసి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు,ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు మంగళపెల్లి హుస్సేన్ మాట్లాడుతూ..దేశంలో మొదటి ప్రధాని మహిళగా రాజభరణలు రద్దు,14 బ్యాంకులు జాతీయం చేయడము, గరీబి హటావో, ఎమర్జెన్సీ విధానము, నిరుపేద కుటుంబాలకు ఇల్లు,వంటి నినాదాలతో దేశంలో ఐరన్ లేడీగా పరిపాలించి ప్రజలలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న గొప్ప మహిళా అని కొరియాడారు,ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ గండి మురళి, జాయింట్ సెక్రెటరీ ధర్మేశ్వరరావు, కమిటీ సభ్యులు అశోక్ కుమార్, పోతుల దిలీప్, నవీన్ ఆర్టిఏ సెల్ తాళ్ల ఉపేందర్, రాజకుమార్,తదితరులు పాల్గొన్నారు,

## ప్రజాపాలన ఆశీర్వాద సభకు బయలు దేరివెళుతున్న వాహనాలకు జెండా ఊపి ప్రారంభించిన ప్రభుత్వ విప్





**తొలి అక్షరం/దంతాలపల్లి, నవంబర్ 19:** వరంగల్ ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో జరిగే ప్రజాపాలన ఆశీర్వాద సభకు బయలుదేరివెళుతున్న సందర్భంగా దంతాలపల్లి మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి, అనంతరం ఇందిరమ్మ జయంతి సందర్భంగా కేక్ కటింగ్ చేసి, ప్రజాపాలన ఆశీర్వాద సభకు బయలుదేరివెళుతున్న వాహనాలకు జెండాఊపి ప్రారంభించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ ఈకార్యక్రమంలో AMC మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మండల అధ్యక్షుడు బట్టునాయక్, pacs చైర్మన్ సంపేట రాము,జిల్లా ప్రధానకార్యదర్శి కొమ్మినేని సతీష్, సంయుక్త కార్యదర్శి లింగారెడ్డి, దంతాలపల్లి మాజీ ఎంపీటీసీ నెమ్మది యకన్న, పొన్నోటి బాలాజీ,హరిక్రిష్ణ, తండ రాములు, ఆవుల సురేష్ యాదవ్, మండల నాయకులు,అన్ని గ్రామాల అధ్యక్షులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## పలు సేవా నిర్వహించి దాతగా వ్యవహరించిన బోనగిరి జ్యోతి శంకర్ దంపతులు




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 19:** తొర్రూర్ పట్టణ కేంద్రానికి చెందిన టీవీదిన ప్రముఖ వ్యాపార వెత్త లయన్స్ క్లబ్ కోశాధికారి బోనగిరి శంకర్ జ్యోతి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు లైన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వారి ఆధ్వర్యంలో అధ్యక్షులు లయన్ నవీన్ కుమార్ అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ తొర్రూర్ అధ్యక్షులు లయన్ నవీన్ కుమార్ మాట్లాడుతూ.. స్థానిక శ్రీ వేంకటేశ్వర ఆలయంలో నూతనంగా నిర్మించిన అలుకు 15000 రూపాయల విలువ గల అది ఫ్యాన్లను, సకల దేవతలకు నిలయమైన స్థానిక గోశాలలో పూలకు 5000 రూపాయల విలువ గల ఒక టాక్టర్ గడ్డిని (గాసాన్ని ), కుమ్మరి కుంట్ల ఉన్నత పాఠశాలలో వేల రూపాయల విలువ గల పోడియం ను విద్యార్థుల సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రాజయ్య కి లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు వారి చేత బోనగిరి శంకర్ జ్యోతి దాతగా వ్యవహరించి అందజేసినట్లు వారు తెలిపారు. అంతేకాకుండా భారత మొదటి మహిళా మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా పాఠశాల విద్యార్థులకు చాక్లెట్లు బిస్కెట్లు అందించి వారి గొప్పతనాన్ని వివరించారు.




అనంతరం ఒంటిగంటకు మహబూబాబాద్ రోడ్డు లోని హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయంలోసుమారు 600 మందికి మధ్యాహ్న బిక్ష ( అన్న ప్రసాదం ) వంట సేవా కార్యక్రమాల్లో దాతగా వ్యవహరించిన బోనగిరి శంకర్ జ్యోతి దంపతులకు అధ్యక్షులు లయన్ చిదిరాల నవీన్ కుమార్ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి లయన్ రమేష్, లయన్ సురేష్, లయన్ డాక్టర్ కుమారస్వామి, లయన్ వజినపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# వరి కొయ్యలను కాల్చడం ఆపేద్దాం: ఏవో వినయ్ కుమార్



**తొలి అక్షరం/నరసింహుల పేట నవంబర్ 19:** నర్సింలు పేట మండలంలోని వంతడుపుల గ్రామంలోని రైతులకు పంట విశేషాలు కాల్చడం వల్ల కలిగే నష్టాలు వివరించడం జరిగింది. మండల ఏవో వినయ్ మంగళవారం ఆయన తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ.దానిలో భాగంగా, పంట అవశేషాలు ఎక్కువ భాగాన్ని రైతు సోదరులు పొలంలో కాల్చి వేయుచున్నారు తద్వారా కారణాలవల్ల పంట అవశేషాలను పొలంలోనే కాల్చే సమస్యతీవ్రమవుతుంధని వివరించడం జరిగింది. పంట అవశేషాలను కాల్చడం ద్వారా మానవాళికి ఊపిరితిత్తుల సమస్యలు ఎక్కువ అవుచున్నవి మరియు గాలి కూడా విపరీతంగా కలుషిత మగుచున్నది.**పంట అవశేషాలను కాల్చడం వల్ల కలిగే దుష్ప్రభావాలు: పోషకాలకు నష్టం:** ఒకటన్ను వరిగడ్డి కాల్చడం వల్ల 5.5 కిలోల నత్రజని 2.3 కిలోల భాస్వరం, 25 పొటాషియం మరియు ఒకటి 1.2 కిలోల సల్ఫర్ తో పాటు సేంద్రీయ కార్బన్ ను కోల్పోతుందని అంచనా వేయబడింది.పంట అవశేషాలనునేలలో చేర్చినట్లైతే నేలకు సేంద్రియ కర్బనము మరియు నత్రజని అంది నేల సారవంతమగును, ఇది పంట వేరు వృద్ధికి దోహదపడును. **నేల లక్షణాలపై ప్రభావం:** మండే అవశేషాలు నుండి వచ్చే వేడి నేల ఉష్ణోగ్రతను పెంచుతుంది.దీనివల్ల నేలలో ప్రయోజనకర సూక్ష్మజీవులు మరణిస్తాయి పంట వేరు జరగదు. అని ఆయన అన్నారు.

# ముందస్తు అరెస్టులో లంబాడా ఐక్యవేదిక (లైవ్) మండల గిరిజన నాయకులు

**• మాలోతు దేవేందర్ నాయక్ జాదవ్**




**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి వరంగల్ జిల్లా పర్యటన సందర్భంగా లంబాడి ఐక్యవేదిక (లైవ్) గిరిజన నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడంపై రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన వ్యక్తం చేస్తున్న లంబాడ ఐక్యవేదిక గిరిజన నాయకులు మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్, మాలోత్ రమేష్ , భూక్య సురేష్ లను. ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు. లైవ్ వేదిక అధికార కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ కూడా వ్యతిరేకం కాదు అయినప్పటికీ ముందస్తు అరెస్టు చేయడంపై అసహనం వ్యక్తం చేస్తున్న లైవ్ నాయకులు. ఎల్ హెచ్ పి ఎస్ లంబాడి, దండోరా వేదికలు నిరసన చేపడితే లంబాడి ఐక్యవేదిక లైవ్ నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని అధికార కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్ . అర్ధరాత్రి పోలీసులు ఇంటి ముందట ప్రత్యక్షమై ముఖ్యమంత్రి వరంగల్ జిల్లాలో ప్రకటన సందర్భంగా అరెస్టు చేశారు.అరెస్టులు కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల ఘటనలు అరెస్ట్ అయిన గిరిజనులను బేషరతుగా విడుదల చేయాలి. ఫార్మా కంపెనీలతో కుమ్మక్కై కోట్ల రూపాయలు దండుకోవడం కోసం అమాయక లంబాడి గిరిజనుల భూములను గుంజుకోవడం రాజ్యాంగ వ్యతిరేకం . తక్షణమే ఆలోచన విధానాన్ని వెనక్కి తీసుకోవాలి.అందుకే రేవంత్ రెడ్డి పర్యటనలను అడ్డుకోవడానికి లంబాడ ఐక్యవేదిక కమిటీ ప్రకటించింది.

# పేద,బడుగు,బలహీనుల వర్గాల కోసం ఇందిరమ్మ రాజ్యం

**• ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, తెల్లం వెంకట్రావు**

**తొలిఅక్షరం/బయ్యారం,నవంబర్ 19:** తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, దేశం,పేద ప్రజల కోసం మాజి ప్రధాని ఇందిరా గాంధీ ఎనలేని కృషి చేశారని ఇల్లందు, భద్రాచలం నియోజకవర్గల ఎమ్మెల్యే లు కోరం కనకయ్య ,తెల్లం వెంకట్రావు అన్నారు.మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బయ్యారం బస్టాండ్ సెంటర్ లోని స్వర్గీయ ఇందిరాగాంధీ 117 వ, జయంతి సందర్బంగా ముఖ్య అతిధులుగా పాల్గొని పూల మాలలు వేసి ఘణంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భారత రత్న,మహిళా తొలి ప్రధాని పేద ప్రజల కోసం గరీబి హటావో అనే నినాదంతో బడుగు, బలహీన వర్గాల కోసం బ్యాంకుల జాతీయకరణ సహాసోపేత నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని వారి సేవలు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల శ్రీనివాస్, ప్రబాకర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, సూరం సుధాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,వెంకటపతి,రాంచంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

# పంట అవశేషాలు కాల్చకుండా వాతావరణ సమతుల్యతకు సహకరించండి: అగ్రికల్చర్ ఆఫీసర్ రాంజీ

**తొలిఅక్షరం/బయ్యారం,నవంబర్19:** రైతులు సాగు చేసిన వరి పంట అవశేషాలను కాల్చవద్ధని,కాల్చడం వలన వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని ఏఓ రాంజీ అన్నారు.మంగళవారం రైతుల వరి అవశేషాలపై రైతులకు ఏఓ అవగహాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వరి,మొక్క జొన్న అవశేషాలు కాల్చడం వల్ల భూమి పైన బాక్టీరియా నశిస్థాయని,వాతావరణం, గాలి కాలుష్యం తో జీవ వైవిధ్యానికి,మానవాళికి ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని,పంట అవశేశాలు కాల్చకుండా పంట భూమిలోనె కలియదున్నడం,కుల్లింప చేయడం వల్ల భూసారం పెరిగి పంటలకు కావలసిన పోషకాలు సమృద్ధిగా లభ్య మవుతాయని,పంటల దిగుబడి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంగం జిల్లా నాయకుడు నంబూరు మధు,రైతులు భధ్రయ్య , హరినాథ్ బాబు, రామకృష్ణ,ఏఇఓ రచన,తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ నాగరాజును పరామర్శించిన టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్..

**• జర్నలిస్టులకు అండగా ఉంటా...**



**తొలి అక్షరం/మహబూబాబాద్ నవంబర్ 19:** మరిపెడ మండలానికి చెందిన జర్నలిస్ట్ నాగరాజు ఖమ్మంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా పరామర్శించి, దైర్యం చెప్పి రూ.2వేల రూపాయల ఆర్థికసహాయాన్ని అందజేసిన టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్..జర్నలిస్ట్ నాగరాజు శస్త్రచికిత్స కోసం కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్ మాట్లాడి రూ.10వేలు కొన్ని రోజుల క్రితమే నాగరాజుకు అందేలా చూడడం జరిగింది.ఈ.. సందర్భంగా టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ. జర్నలిస్ట్ లకు కార్పోరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్యసేవలు అందేలా రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్ట్ కు రూ.10వేల ఆర్థికసహాయం అందజేసిన కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్ కు టియుడబ్ల్యూజే(ఐజేయు) పక్షాన దన్యవాదాలు తెలిపారు.ఈ.. కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లాసహాయకార్యదర్శి రావూరి ప్రశాంత్, యూనియన్ నాయకులు కొండల్ రావు, రాజశేఖర్, వెంకటరమణ పాల్గొన్నారు.

# ఘనంగా లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్ ఆధ్వర్యంలో వరల్డ్ టాయిలెట్స్ డే వేడుకలు




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 19:** వరల్డ్ టాయిలెట్స్ డే సందర్భంగా పారిశుద్ధ కార్మికులను సన్మానించడం అభినందనీయం అని టీచర్స్ క్లబ్ అధ్యక్షుడు చింతల సురేష్ అన్నారు. మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్ ఆధ్వర్యంలో వరల్డ్ టాయిలెట్స్ డే సందర్భంగా ప్రతిరోజు నిత్యం గ్రామాలు పట్టణాలు నగరాలను శుభ్రంగా ఉంచే పారిశుద్ధ్య కార్మికులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ మాట్లాడుతూ..వరల్డ్ టాయిలెట్స్ డే ను పురస్కరించుకుని మన తొర్రూరులోని మున్సిపాలిటీలో పనిచేస్తూ ప్రతిరోజు ఉదయం 5:30 గంటల నుండి పని ప్రారంభించి ఏలాంటి చెత్త చెదారం లేకుండా శుభ్రం చేసే పారిశుద్ధ కార్మికులను టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించడం అభినందనీయమన్నారు. ఎంతో కష్టపడి పనిచేసే పారిశుద్ధ్య కార్మికులను గుర్తించడం టీచర్స్ క్లబ్ కి సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి వెలిదే సురేష్ కుమార్, మరియు క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ రాయిపెల్లి యాకయ్య, క్లబ్ ప్రతినిధులు తోట రమేష్, క్లబ్ డైరెక్టర్ చింతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ కార్యక్రమంలో స్పీడ్ పెంచండి

**• ఇల్లందు నియోజకవర్గ ఇన్ చార్జి విమల్ జైన్**



**తొలి అక్షరం/బయ్యారం,నవంబర్ 19:** దేశంలో బీజేపీ ప్రభుత్వ పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, బిజెపి సభ్యత్వం ప్రతి ఒక్కరు తీసుకోవాలని ఇల్లందు నియోజకవర్గ బిజెపి సభ్యత్వ నమోదు ఇన్చార్జి విమల్ జైన్ పిలుపు నిచ్చారు.మంగళ వారం బిజెపి మండల ముఖ్య నాయకులు,గ్రామ అధ్యక్షుల సమావేశము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు ఎలమంచలి వెంకటేశ్వరరావు, బిజెపి సభ్యత్వ ఇన్చార్జి నాయకులు పాల్గొని మాట్లాడుతూ మండలంలో బిజెపి సభ్యత్వం స్పీడ్ పెంచాలని ప్రతి వార్డులలో బిజెపి కార్యకర్తలు ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. క్రియాశీల సభ్యత్వం కోసం వంద మందిని పార్టీ సభ్యత్వం ఇప్పించాలని తెలిపారు. సభ్యత్వం వివరాలపై కార్యకర్తలకు పూర్తి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు నరేష్,కార్యదర్శి నాని శ్రీనివాస్,ఇతర నాయకులు నంబూరు రామకృష్ణ, చంద్రయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మకల్ గ్రామంలో కుటుంబ సమగ్ర సర్వేను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**తొలి అక్షరం/కరీంనగర్, నవంబర్ 19:** కరీంనగర్ మండలం బొమ్మకల్ గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను మంగళవారం కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లకు పలు సూచనలు చేశారు. సర్వేలో భాగంగా ఎవరిని ఇబ్బంది పెట్టకుండా, ప్రజలు కూడా సర్వే సిబ్బందికి సహకరించాలని కోరారు. షెడ్యూల్ ప్రకారం ఎప్పటికప్పుడు సర్వే చేపట్టి ఆన్లైన్ ప్రక్రియను చేయాలని సూపర్వైజర్లకు కమిషనర్ సూచించారు.



# రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించిన ఆదర్శ పాఠశాల విద్యార్థిని కైత కేజియా

**• మండల ప్రజలు అభినందనలు**



**తొలి అక్షరం/నర్సింహులపేట,నవంబర్19:** ఎస్ జి ఎఫ్ అండర్ 19 తైక్వాండో రాష్ట్ర స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నర్సింహులపేట ఆదర్శ పాఠశాలలో ఫస్ట్ ఇయర్ బైపిసి చదువుతున్న విద్యార్థిని కైత కేజియను ఆ పాఠశాల ప్రిన్సిపల్ నర్సిరెడ్డి మరియు ఉపాధ్యాయుల బృందం మంగళవారం అభినందించారు.ఈనెల సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థిని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బ్రోంజ్ మెడల్ విజేతగా నిలిచినట్లు ఆయన తెలిపారు.ఈ క్రీడలకు పరోక్షంగా కృషిచేసిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనును అభినందించారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఆటల పోటీలు జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. శిరీష



**తొలి అక్షరం/మహబూబాబాద్ నవంబర్ 19:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం- 2024 పురస్కరించుకొని దివ్యాంగుల జిల్లా స్థాయి ఆటల పోటీలు తేదీ.23-11-2024 న జిల్లాలో దివ్యాంగులకు ఈ నెల 23న ఎన్.టి.ఆర్ స్టేడియం మహబూబాబాద్ నందు దివ్యాంగులకు ఆటల పోటీలు జరుగునని, జిల్లా స్థాయిలో జరిగే ఆటల పోటీలలో పాల్గొనే దివ్యాంగులు జూనియర్ విభాగం వయస్సు వారు 10-17 సంవత్సరాలు మరియు సీనియర్ విభాగంలో 18-54 సంవత్సరాలు వారికి షాట్పుట్, చెస్, క్యారమ్ పోటీలు బాల బాలికలకు విడివిడిగా ఆటల పోటీలు నిర్వహిస్తున్నాము. కావున ఈ పోటీలలో స్పెషల్ స్కూల్ పిల్లలు, దివ్యాంగులు పాల్గొని జిల్లా స్థాయి ఆటల పోటీలను దిగ్విజయం చేయవలసినదిగా, జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో ఉన్న వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపబడునని జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. శిరీష తొలి అక్షరంతో మంగళవారం ఒక ప్రకటనలో ఆమె తెలిపారు. ఇతర వివరముల కొరకు 9133415312 సంప్రదించాలని పేర్కొన్నారు.

# ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా రావి మొక్క నాటిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కేంద్రంలోని ఇందిరా గాంధీ సెంటర్లో భారత దేశ తొలి మహిళా ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య రావి మొక్క నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి ప్రాణవాయువు పశు పక్ష జాతులకు చెట్లే జీవనాధారం మనం చెట్లను పెంచడం వల్ల చెడుగాలని ఆకర్షించుకొని మంచి వాతావరణాన్ని అందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె లాల్ టైలర్ కీర్తి వెంకటేశ్వర్లు, ముంజ జనార్ధన్,పసునూరి ప్రభాకర్ తదితరులు పాల్గొని శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మహనీయురాలికి ఘన నివాళులర్పించారు.

# నార్కోటిక్ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి







**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి(సాంబ)నవంబర్ 19** రాష్ట్రంలో మత్తు పదార్థాల కట్టడికోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలల్లో భాగంగా వరంగల్ నగరంలో నూతంగా ఏర్పాటు చేసిన వరంగల్ నార్కోటిక్ పోలీస్ స్టేషన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి కాళోజి కళాక్షేత్రం ప్రాంగణంలో వర్చువల్ విధానంతో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నార్కోటిక్ విభాగం డైరెక్టర్ సందీప్ శాండిల్య, శాంతిభద్రతల అదనపు మహేష్ భగవత్, ఎస్పీ సాయి చైతన్య ముఖ్యమంత్రి పుష్పాగుచ్చాలను అందజేశారు. అనంతరం ములుగు రోడ్డు లోని ఇండస్ట్రియల్ ఏరియాలో నూతనంగా నెలకొల్పబడిన వరంగల్ నార్కోటిక్ పోలీస్ స్టేషన్ భవనం నుండి అధికారికంగా కార్యకలాపాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఈ నూతన నార్కోటిక్ పోలీస్ స్టేషన్ తొలి డి.ఎస్పీ బాధ్యతలు చేపట్టిన సైదులుని నార్కోటిక్ డైరెక్టర్ సందీప్ శాండిల్యతో పాటు ఎస్పీ సాయి చైతన్య అభినందించారు.ఈ సందర్భంగా నార్కోటిక్ డైరెక్టర్ సందీప్ శాండిల్య మాట్లాడుతూ తెలంగాణ ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడమే తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ప్రధాన లక్ష్యమని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ విభాగం ఆధ్వర్యంలో వరంగల్ లో నూతనంగా నార్కోటిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని. ముఖ్యముగా వరంగల్, ఖమ్మం కమిషనరేట్ పరిధితో పాటు ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్, కొత్తగూడెం జిల్లాలో గంజాయితో ఇతర మత్తు పదార్థాలను నియంత్రణ చేయడంతో పాటు విద్యార్థులకు బాల్యం నుండి మత్తు పదార్థాలపై కల్పించడంటో పాటు, డ్రగ్స్ వినియోగం, అమ్మకాలు పాల్పడటం ద్వారా జరిగే అనర్థాలపై విద్యార్థులు, ప్రజలకు అవగహన కల్పించడం జరుగుతుందని.. నూతనంగా ఏర్పాటు చేసిన ఈ పోలీస్ స్టేషన్ లో ఒక డి. ఎస్పీ, ఇద్దరు ఇన్స్ స్పెక్టర్లు, ముగ్గురు ఎస్. ఐలు, నాలుగురు హెడ్ కానిస్టేబుళ్ళు, ఏడుగురు కానిస్టేబుళ్ళు పనిచేస్తారని. ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన 1908 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం ఇవ్వగలరని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచబడుతాయని నార్కోటిక్స్ డైరెక్టర్ తెలిపారు, ఈ కార్యక్రమం ఇన్స్ స్పెక్టరు రవిందర్ తో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనకు కృషి చేసిన మాజీ ప్రధాని ఇందిరా గాంధీ

- **కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 19:** గరీబీ హటావో నినాదంతో దివంగత ప్రధాని ఇందిరాగాంధీ పేదరిక నిర్మూలన కృషి చేశారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లు అన్నారు.మంగళవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించారు.మాజీ ప్రధాని చిత్రపటానికి పూలమాలవేసి కాంగ్రెస్ నాయకులు ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఇందిరాగాంధీ ప్రధానిగా ప్రవేశపెట్టిన బ్యాంకుల జాతీయం,ఎస్సీ,ఎస్టీలకు భూమి పంపిణీ వంటి అనేక పథకాలు ప్రజలకు ఎప్పటికీ గుర్తుండిపోతాయని తెలిపారు. గిరిజనులు,దళితుల అభ్యున్నతికి ఆమె ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకొని అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ప్రపంచంలోనే ఇందిరాగాంధీ ఉక్కు మహిళగా పేరుగాంచారని గుర్తు చేశారు.తన హయాంలో రాజభరణాలు రద్దుచేశారని, బ్యాంకులను జాతీయం చేశారని గుర్తు చేశారు.ఇందిరా గాంధీ కుటుంబం వల్లనే దేశం ప్రగతిపథంలో అగ్రరాజ్యాల సరసన నిలిచిందని చెప్పారు. అనంతరం హన్మకొండలో జరిగిన ప్రజా పాలన విజయోత్సవ సభకు మండలం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లడంతో జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి,మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు మెరుగు మల్లేశం గౌడ్, కిషన్ యాదవ్, ముద్దసాని సురేష్, వెంకన్న యాదవ్,వెలుగు మహేశ్వరి,బిజ్జాల అనిల్, యశోద తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిసి కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి

- **తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలి**
- **ప్రజల అవసరాల మేరకు బస్సులు పెంచాలి....**



**తొలి అక్షరం/జగిత్యాల టౌన్, నవంబర్19:** జగిత్యాల పట్టణంలోని బస్ డిపో ముందు CITU ధర్నా2019 డిశంబర్ నెల నుండి ఆర్టిసి కార్మిక సంఘాలపై విధిస్తున్న ఆంక్షలను ఎత్తివేయాలని, తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, ఆర్టిసి నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలని, సామాజిక భద్రతా పథకాలైన పిఎఫ్, ఎస్ఆర్బిఎస్, ఎస్బిటి ట్రస్టుకు కార్మిక సంఘాల ప్రతినిధిల భాగస్వామ్యంతో బోర్డు ఆఫ్ ట్రస్టీలను నియమించాలని, ప్రజాతంత్ర హక్కులు పునరుద్ధరించాలని సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ బస్ డిపోల వద్ద ధర్నాలకు పిలుపు నిచ్చింది. ఈ పిలుపు భాగంగా జగిత్యాల పట్టణంలోని బస్ డిపో వద్ద ధర్నా కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఈకార్యక్రమానికి హాజరైన CITU రాష్ట్ర కమిటీ సభ్యులు బోమ్మెన సురేష్ మాట్లాడుతూ ఆర్టిసి కార్మికులు ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టిసి కార్మికోద్యమంపై ఆంక్షలు విధించింది న్నారు. కార్మికుల నుండి ప్రశ్నే రాకుండా చేయడం ద్వారా ఆర్ టిసిని తమ ఇష్టారాజ్యంగా నడవడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం చేసిందని. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకున్న అధికారులు, డిపో మేనేజరు నుండి పై అధికారి వరకు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పని గంటలు, పని వేళలు, పని భారాలు విపరీతంగా పెంచారు. వారంలో ఆరు రోజుల పాటు సింగిల్ క్రూ డ్యూటీలు చేయిస్తున్నారు. సిబ్బంది సరిపోను లేరని ఆఫ్ క్యాన్సిల్, డబుల్ డ్యూటీ చేయాలని, ఒత్తిడి చేయడమే కాక డ్యూటీ అయిపోయిన తర్వాత కూడా మరో ట్రిప్ వేయమని వత్తిడి చేస్తున్నారు. మహిళలను కూడా మినహాయించడం లేదు. పెరిగిన పని భారం మూలంగా మహిళలను కూడా అర్థ రాత్రి వరకు డ్యూటీలు చేయిస్తున్నారు. కొంతమంది కార్మికులు డబుల్ డ్యూటీలు చేయడం లేదని, నెలకు 4 డబుల్ డ్యూటీలు ఖచ్చితంగా చేయాలని, అలా చేయని పక్షంలో వారికి సెలవు ఇవ్వమని, వారిపై చర్యలు తీసుకుంటామని, పర్మినెంట్ డ్యూటీ చార్టుల్లో మార్పులు చేస్తామని ఒక డిపో మేనేజర్ బహిరంగ నోటీసు బోర్డులు వేస్తూన్నారు. ఇదే తరహాలో అనేకమంది డిపో మేనేజర్లు వ్యవహరిస్తున్నారు. అత్యవసరమైన పరిస్థితులలో కూడా ఒక్క రోజు సెలవు పొందడం గగనంగా వుంటుంది. దీనికి ప్రధాన కారణం సిబ్బంది కొరత. అవసరమైన సిబ్బందిని రిక్రూట్ చేయకుండా కార్మికులను వేధించడం సరయింది కాదు. తక్షణమే ఇటువంటి వేధింపులు ఆపాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నదన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆర్టీసిలో యూనియన్ కార్యకలాపాలకు అనుమతిస్తామని కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ కార్మికులకు హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చి 11నెలలు పూర్తయినా ఇంత వరకూ ఆ హామీని అమలు చేయలేదు. పైగా బిఆర్ఎస్ ప్రభుత్వం నియమించిన వెల్ఫేర్ కమిటీలను కొత్త వారితో నిమమించాలని ఆర్టీసిని ఆదేశించిడం ద్వారా ఆర్టిసి కార్మికోద్యమంపై ఆంక్షలు ఎత్తివేసే ఉద్దేశ్యం తమకు లేదని చెప్పకనే చెపుతున్నారు. 11 నెలలు గడిచినా రవాణ మంత్రి గారు కానీ, ఆర్టిసి యమాజన్యం కానీ కార్మిక సంఘాలతో ఒక్క సారి కూడా సమావేశం నిర్వహించలేదు. 2017 వేతన పెంపుదల కూడా ఏకపక్షంగానే ప్రకటన చేసి, ఎరియర్స్ ను రిటైర్మెంట్ సమయంలో చెల్లిస్తామని ప్రకటించి కార్మికులకు అన్యాయం చేశారు. ఆర్టిసి నిర్వహణలో కార్మిక సంఘాల అనుభవాలను, అభిప్రాయాలను తీసుకోవడం లేదని మండిపడ్డారు. తక్షణమే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకోవడం అనేది పాలకుల భిక్షకాదు. దశాబ్దాలపాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కు ఈ ట్రేడ్ యూనియన్ యాక్ట్-1926. రాజ్యంగం పైన ప్రమాణం చేసిన పాలకులు ఆ రాజ్యంగం కల్పించిన ప్రజాతంత్ర హక్కులను కాలరాలయడం, యూనియన్ కర్తకాలపాలపై ఆంక్షలు విధించడం, కార్మికుల గొంతు నొక్కడం అత్యంత దుర్మార్గమైనది. ఈ వైఖరితో వున్న పాలకులు రాష్ట్ర ప్రజల ప్రజాతంత్ర హక్కులను కూడా హరించే ప్రమాదం వుందని. అందుకనే ఆర్టిసి కార్మకులకు రాష్ట్ర కార్మిక వర్గం, ప్రజానీకం యావత్తు అండగా ఉంటుందని అన్నారు.ఈ ధర్నా కార్యక్రమం CITU జిల్లా కమిటీ సభ్యులు వి.వెంకటచారి,బోత్ర శేఖర్, MD రఫిక్ రైతు సంఘము నాయకులు గర్వందుల రమేష్, మల్యాల సురేష్, అజయ్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 19:** మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రతీ మంగళవారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం మంగళవారం తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని జయశంకర్ సర్కిల్ లో మాశెట్టి జమున రమేష్, సింగారపు మధు, జక్కుల స్రవంతి లింగమూర్తిల సహకారంతో కొనసాగింది. ఈ కార్యక్రమంలో సంస్థ మండల అధ్యక్షుడు కాసోజు సాయినాథ్ చార్యులు, పయ్యావుల ప్రవీణ్ యాదవ్, కొత్త వెంకట్ రెడ్డి, మియాపురం రమాకాంత్, చీకటి శ్రీధర్, యనమాల శ్రీధర్, కాసోజు రాజేష్, మద్దెల సంతోష్, శ్రీపాద పీతాంబ్రచారి, కందుకూరి బాస్కర్, దరావత్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## 21న మండల స్థాయి చెకిముకి పోటీలు



**తొలి అక్షరం/పాపన్నపేట, నవంబర్ 19:** మెదక్ జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ఈనెల 21వ తేదీన మండల స్థాయి చెకి ముఖి పోటీలు నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మోహన్ రావు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆయా మండలాల పరిధిలోని ఉన్నత పాఠశాలలో 8, 9, 10 తరగతులలో పాఠశాల స్థాయి చెకుముకి పోటీలలో ప్రథమ స్థానం సాధించినవారు మండల స్థాయి పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందని ఆయన వివరించారు.

## ఆదర్శ పాఠశాల కళాశాలలో ఎకనామిక్స్ బోధించుటకు ఆహ్వానం

- **కళాశాల ప్రిన్సిపాల్ రమేష్**

**తొలి అక్షరం/చిట్యాల,నవంబర్ 19:** జయశంకర్, భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల మండలంలో ఉన్న ఆదర్శ పాఠశాల కళాశాలలో( మోడల్ స్కూల్) గంటల ప్రాతిపదికన ఆంగ్ల మాధ్యమంలో పనిచేయుటకు దరఖాస్తులు కోరుతున్నారు. పి.జి.టి విభాగంలో ఎకనామిక్స్ సబ్జెక్టు ఖాళీగా ఉంది. దీనికి తొమ్మిదవ తరగతి నుండి,, 12వ తరగతి వరకు బోధించవలసి ఉంటుంది. దరఖాస్తుదారులు, తమకు సంబంధించిన సబ్జెక్టు లలో పీజీ బీఈడీ, పూర్తి చేసి అర్హత కలిగి ఉండాలి అని అన్నారు దరఖాస్తులు 22 వరకు స్వీకరిస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**తొలి అక్షరం/జగిత్యాల టౌన్, నవంబర్ 19:** జగిత్యాల పట్టణ పొన్నాల గార్డెన్స్‌లో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు 2024 కార్యక్రమంలో భారత దేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారత రత్న స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలువేసి ఘన నివాళులు అర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అనంతరం జగిత్యాల పట్టణానికి చెందిన 170 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 47 లక్షల రూపాయల విలువగల చెక్కులను,12 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి,షాది ముభారాక్ ద్వారా మంజూరైన 12 లక్షల రూపాయల విలువగల చెక్కులను అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆడువలజ్యోతిలక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,కౌన్సిలర్ లు,కో ఆప్షన్ నాయకులు,మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మండల బీఆర్ఎస్ నాయకులు

**తొలి అక్షరం/చిట్యాల,నవంబర్ 19 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి (సి) గ్రామంలో ఉమ్మగని రాజేశ్వరి ,ఏలేటి రామయ్య పల్లి గ్రామంలో గొర్రె మల్లయ్య కొత్తూరి రాం రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు వారి కుటుంబాలను చిట్యాల మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి మరి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

